విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 2, సెప్టెంబరు -2025 4 పేజీలు

వెంకయ్యనాయుడును కలిసిన తెలుగు అకాడమీ చైర్మన్ విల్సన్

విశాలాంధ్ర-కావలి : భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్ డి విల్సన్ శరత్ చంద్ర సోమవారం వెంకటా చలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నాయుడు విల్సన్‌కి ఆశీస్సులు అందచేశారు. తెలుగు భాషా పరిరక్షణకు పాటు పడాలని ఉద్బోధ చేశారు. విజయవాడలోని తెలుగు అకాడమీ కార్యాలయాన్ని సందర్శించాలని విల్సన్ కోరారు. విల్సన్ వెంట బీజేపీ నేత కేవి (కే. వెంకటేశ్వర్లు,) వున్నారు.

రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోను - ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ మాలేపాటి

విశాలాంధ్ర-కావలి : దగదర్తి - రాచర్లపాడు ఛానల్ పనులను నాసిరకంగా నిర్మిస్తూ పాత ప్రతిపాదలను తుంగలో తొక్కి, కొత్తగా ప్రతి పాదనలను మార్చి రైతులకు అన్యాయం చేస్తున్నారని ఈరోజు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కావలిలోని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని కలిసి విష యాన్ని సవివరంగా వివరించి, మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ప్రతిపా దనలను గంగలో కలిపి ఇప్పుడు చేస్తున్న పనులు నాసిరకంగా రైతులకు అన్యాయం జరిగేలా ఉన్నాయని తెలిపారు. ఒక రైతుగా.. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్‌గా.. రైతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోనని, దీనిపై ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ విషయంపై

2 లో

కావలి ఎమ్మెల్యే మనీ స్కాంపై విచారణ జరిపించాలి

మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి సవాల్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కావలి ఎమ్మెల్యే మనీ స్కాంపై విచారణ జరిపించాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి సవాల్ విసిరారారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న గ్రీవెన్స్‌లో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , నెల్లూరు రూరల్ ఇన్చార్జ్ ఆనం విజయకుమార్‌రెడ్డి, కావలి నియోజక వర్గవైసీపీ కార్యకర్తలతో కలిసి కావలినియోజకవర్గంలోజరుగుతున్నఅక్ర కమాలపై జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డా.కాకాణి గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్‌కు వందలాదిమంది కావలి నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టిడిపి పార్టీకి చెందిన శాసనసభ్యులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. అవినీతి, అక్రమాలకు ప్రశ్నిస్తే, వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై అక్రమ కేసు బనాయించారు. జలదంకి మండలం, అన్నవరం గ్రామంలో కావలి శాసనసభ్యుడు నిర్వహించే క్వారీలో పరిమితికి మించి అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నాయని డ్రోన్ ద్వారా పరిశీలించడానికి వెళ్లితే అక్రమంగా హత్యాయత్నం కేసు నమోదు చేశారన్నారు. .ఎమ్మెల్యే లేని ప్రాంతంలో, ఎమ్మెల్యేని చంపడానికి డ్రోన్ ఎగరవేశారని కేసు నమోదు చేయడం హాస్యాస్పదమన్నారు. ఎక్కడ బెయిల్ మంజూరు అవుతుందోనని ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించారు. కావలిలో పెడుతున్న అక్రమ కేసులపై యస్పికి విన్నవించిన స్పందన లేదన్నారు. కావలిలో జరిగిన మనీ స్కాంలో బాధితులకు ఎటువంటిన్యాయం

2 లో

73 మంది బాధితులకు 43.07 లక్షల సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు : పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు నిజమైన సంజీవనిగా ఉపయోగపడుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 73 మంది లబ్ధిదారులకు 43.07 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అలాగే ఒక %రాజ% బాధిత కుటుంబానికి రూ. 3.00 లక్షలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టతరంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల ఆరోగ్య విషయంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని స్పష్టం చేశారుఆరోగ్యశ్రీ పరిధిలోకి

2 లో

వెంకటేశ్వర జనార్ధన్ రెడ్డి కాలనీ సచివాలయం వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వెంకటేశ్వర జనార్ధన్ రెడ్డి కాలనీ సచివాలయం వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ చేయాలా అని మీకు అనిపిస్తే నెల్లూరు నగరంలో ఎన్నో వార్డులో ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. కోట్లాది రూపాయలుప్రజలేతీసుకొచ్చిపన్నుబకాయిలను చెల్లిస్తున్నారు. అయితే గత 30 ఏళ్ల ఇంటి పనులు ఒకేసారి కట్టమన్నారం సరైన పద్ధతి కాదు జనార్ధన్ రెడ్డి కాలనీ ఇచ్చే దాదాపు 35 సంవత్సరాలు పూర్తి కావస్తుంది ఇప్పుడు దాకా ఇక్కడనికులకు ఏ వసతులులేవు దాదాపు ఇక్కడ రోడ్లువేసి 15 ఏళ్ళు అవుతుంది డ్రైనేజ్ కాలువలు ఇప్పటివరకు పూర్తికాలేదు అయితే ఇటీవల అధికారంలో వచ్చిన టిడిపి ప్రభుత్వం ప్రజల పైన పనుభారం మోపడం సరైన పద్ధతి కాదు ఇప్పటికే అధిక ధరలతో ప్రజలు నానా ఇబ్బందులు పడతా ఉంటే కొత్తగా ఇంటి పన్ను వడ్డీతో సహా చెల్లించాలి లేని పక్షాన కోర్ట్ నోటీసులు ఇస్తాం అని చెప్పి సచివాల యం సిబ్బంది ప్రజలను భయపడడం జరుగుతుంది. పనులు కట్టని మీ ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లగొడతామని చెప్పి బెదిరింపులకు పాలు పడుతున్నారు మంత్రి నారాయణ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను చెప్పి వాళ్ళు ప్రజలకు చెప్పడం జరుగుతుంది సచివాలయం సిబ్బంది అరాచగాలకి పాలు పడుతున్నారు ఇంటి కరెంట్ కట్ చేస్తాం కులై నీళ్లను కట్ చేస్తామని చెప్పి బెదిరింపులకు పాల్పడు తున్నారు. ఇది సరైన వైఖరి కాదు దీని పట్ల కమిషనర్, సచివాలయం సిబ్బంది గానీ ప్రజల జోలికి వస్తే భారీ ఎత్తున నిరసనలు తెలియజేస్తాం అంతేకాకుండా కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం. మంత్రి నారాయణ కార్యాలయాన్ని అదేవిధంగా ఆయన పర్యటనలో అడ్డుకుంటామని మున్నా హెచ్చరించారు. ప్రజలను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదు ప్రజల్ని ఇబ్బంది పెట్టే విధంగా ఈ ప్రభుత్వం గాని ప్రజాప్రతి నిధులు గాని ప్రజల్ని ఇబ్బంది పెట్టే విధంగా చేస్తే మాత్రం ఊరుకునేది లేదు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో 54 డివిజన్ ప్రజలు, పన్ను భారం బాధ్యులైన అందర్నీ ఏకం చేసి ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరి స్తున్నాం.... ఈ కార్యక్రమంలోసిపిఐ నాయ కులు షేక్ షాన్ వాజ్ లీలా మోహన్ ఏఐవైఎఫ్ నాయకులు బాదుల్లా షబ్బీర్ గౌస్ బాషా మీరా వాసుదేవ రెడ్డి మనోహర్ జబ్బర్ భాషలు షాజహాన్ సాధ్యం కరిముల్లా రాహుల్ ఇమాంబి రహిమ గౌసియా సాయి నా తదితరులు పాల్గొన్నారు.

రూ.4 వేలు పెన్షన్ ఇచ్చే రాష్ట్రం దేశంలోనే లేదు :ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు : రూ.4000 పింఛన్ ఇచ్చే రాష్ట్రం దేశంలోనే లేదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మనుబోలు మండలం వడ్లపూడి ,మడ, అక్కంపేట గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాలుగు వేల రూపాయలు వృద్ధాప్య పింఛన్ అంద చేస్తున్నామని తెలిపారు. మంచం మీద ఉన్న వారికి 15000 పెన్షన్ అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం దేనని అన్నారు. బులుగు మీడియాలో నాలుగు వేలు పెన్షన్ ఇస్తున్న ఏదో ఒకటి విమర్శ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా భారీగా పెన్షన్ పెంచారని తెలిపారు. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అంతమందికి ఇచ్చామని వాటి గురించి ఎందుకు వైకాపా మాట్లాడదని ఎద్దేవా చేశారు. శ్రీ శక్తి పథకం ప్రారంభించి మహిళలు సంతోషంగా ఉన్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు పాటు పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచారని అదే చంద్రబాబు ఏకంగా 1000 రూపాయలు పెంచారని గుర్తు చేశారు. సంవత్సరానికి 33 వేల కోట్లకు

2 లో

మనీ స్కాంపై విచారణ జరిపించాలి

(మొదటి పేజీ తరువాయి)
చేయకుండా, మొక్కుబడిగా అరెస్టు చేసి వదిలేశారని తెలిపారు. రూ.900 కోట్లతో కూడిన అతిపెద్ద మనీ స్కాం కావలిలో జరిగింది.నష్టపోయిన బాధితులకు న్యాయం చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎన్ని వేషాలు వేసినా,ఎన్ని మాటలు మాట్లాడినా, ఎన్ని కారుకూతలు కూసినా మీ అవినీతిని బట్టబయలు చేసి తీరుతామన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏమి జరిగిన అందరం అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే స్థాయిని మరిచి నోరు ఉందని మాట్లాడుతున్న కావలి శాసనసభ్యుని ప్రజలు అసహ్యించుకుంటున్నారు. మాజీఎమ్మెల్యేకిలివేటిసంజీవయ్యమాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు జరిగే ఇబ్బందులు గురించి, ప్రజలకు అండగా నిలబడవలసిన బాధ్యత రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపై ఉందన్నారు.కూటమి ప్రభుత్వం అవినీతి, అక్రమాలపై జిల్లా అధ్యక్షులు మా నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ కుమార్ రెడ్డిమాట్లాడుతూ. కూటమి ప్రభుత్వాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించినా, ప్రజలతో కలిసి పోరాడినా అణగతొక్కాలనే ఆలోచనతో హత్యాయత్నం కేసులు పెడుతున్నారన్నారు. మీడియా ప్రశ్నలకు మాజీ మంత్రి కాకాణి సమాధానం ఇస్తూఅన్నవరంలో అక్రమ మైనింగ్ పై కావలి ఎమ్మెల్యే అవినీతికి పాల్పడకపోతే, వాస్తవాలు నిగ్గుతేల్చాలన్నారు. పేద వాళ్ల సొమ్ముపై ఆశపడిన కావలి ఎమ్మెల్యే లాంటి వారు శాసనసభకు అర్హులా! కావలి ఎమ్మెల్యేకు దమ్ము, ధైర్యముంటే మనీ స్కామ్‌పై విచారణ జరిపించి, నిజ నిజాలు బయటపెట్టి, ప్రజలకు తెలియజేయాలని ఛాలెంజ్ చేశారు.

రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోను

(మొదటి పేజీ తరువాయి)
తిరుపతిలోని ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ని, నెల్లూరులోని విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, పే, అకౌంట్, ఇరిగేషన్ సూపరిండెంట్ ని కలిసి అర్జీలను సమర్పించడం జరిగిందని అదేవిధంగా పత్రికా విలేకర్ల సమక్షంలో మన కావలి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని కలిసి విషయాన్ని కూలంకుషంగా వివరించానని, తప్పక దీనిపై అధికారులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారుదగదర్తి, అల్లూరు, బోగోలు మండలాలతో పాటు 23 గ్రాముల రైతులకుగాను 23000 ఎకరాల పంట పొలాలు బీడు భూములుగా మారనున్నాయని, రైతుల కడుపు కొట్టడానికి ఇటువంటి పనులు చేపడుతున్నారని తెలిపారుగతంలో ఎంతో కష్టపడి ఈ కెనాల్ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వద్ద ప్రతిపాదనలు మంజూరు చేయించామని, కానీ గత వైసిపి ప్రభుత్వంలో దానిని నిర్వీర్యం చేశారని, మరలా ఇప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా ఇటువంటి నాసిరకంగా రైతులకు అన్యాయం జరిగేలా పనులు చేస్తుంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారుతక్షణమే డి.ఆర్ ఛానల్ నిర్మాణ పనుల్లో జరిగే అవకతవకలను ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రైతుకులకు తగు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణి

(మొదటి పేజీ తరువాయి)
రాని రోగాలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు అందిస్తున్నామని వివరించారు.గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేదలకు ఏలాంటి వైద్య సహాయ ఖర్చులకు నిధులు విడుదల చేయకుండా చేయకుండా పేద ప్రజల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాలని విమర్శించారు..గుడ్లూరు మండలం: 19 మంది - 11.38 లక్షలు కందుకూరు రూరల్: 10 మంది 3.57 లక్షలు కందుకూరు అర్బన్: 21 మంది 11.57 లక్షలు లింగసముద్రం మండలం: 9 మంది - 5.20 లక్షలుఉలవపాడు మండలం: 5 మంది - 4.31 లక్షలు ఉలవపాడు మండలం (ఇతరులు): 9 మంది 7.09 లక్షలు మొత్తం: 73 మంది 43.07 లక్షలుముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల అధ్యక్షుడు పూరిమెట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

రూ.4 వేలు పెన్షన్ ఇచ్చే రాష్ట్రం దేశంలోనే లేదు :ఎమ్మెల్యే సోమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
పైగా పెన్షన్ పంపిణీ చేశామని, ఈ నెలలో 2750 కోట్లు పెన్షన్ పంపిణీ చేశాం అన్నారు. అనంతరం అక్కంపేటలో పలు సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి, పి రామకృష్ణయ్య, వడ్లపూడి సర్పంచ్ రమాదేవి, రఘురామ నాయుడు, సుమన్, నాయుడు, యానాది, నాయుడు మైనారిటీ నాయకుడు అమీర్ భాష,నీటి సంఘం అధ్యక్షులు కోదండరామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మధు నాయుడు, మస్తాన్ నాయుడు,సుధాకర్ రెడ్డి, పి అశోక్, సుమన్ తేజ, ఆదిరెడ్డి,సాని వెంకట రమణయ్య, చల్లగిరిప్రసాద్, శివుడు రాజా గౌడ్, చల్లగిరి చిట్టిబాబు, అధికారులు: తాహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో జలజాక్షి, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రామచంద్ర యాదవ్‌ను కలిసిన కరేడు రైతులు

విశాలాంధ్ర - ఉలవపాడు : భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ విజయవాడ నుండి పుంగనూరు వెళుతుండగా హైవేపై కలవాలని కరేడు రైతులు మరియు రామకృష్ణాపురం గిరిజనులు ప్రయత్నం చేయగా అడుగడుగునా పోలీసు వారు అడ్డంకులు సృష్టించి ఎన్ని ఇబ్బందులు పెట్టినా అంతిమంగా బిట్రగుంట పెట్రోల్ బంకు వద్దకు రామచంద్ర యాదవ్ గారిని కలసి ఉద్యమానికి మళ్లీ ఊపిరి పోయాలని కోరగా రెండు మూడు రోజులలో కరేడు కువస్తాను మీ భూములు పోకుండా ఎంతటి పోరాటానికైనా త్యాగానికైనా నేను సిద్ధంగా ఉన్నానని రామచంద్ర యాదవ్ తెలిపారని మిరియం శ్రీనివాసులు తెలిపారు.కరేడు గ్రామ ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోలీసు వారు అడుగడుగున ఆంక్షలు విధిస్తూ మా భూములను ఇండోసోలార్ ప్రాజెక్ట్ కి ఇచ్చే విధంగా వ్యవహరించటం ఎంతవరకు న్యాయమని రైతు ఉద్యమ నాయకుడు మరియు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు నెల్లూరు జిల్లాలో పోలీసు ఆంక్షలు ఉన్నాయని ప్రకాశం జిల్లాలో మాగుంట సుబ్బరామిరెడ్డి ఫ్యాక్టరీ వద్ద రామచంద్ర యాదవ్ గారిని కలుద్దామని ప్రయత్నం చేస్తే నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాలో పోలీసులు అడ్డగించి రైతులను రామచంద్ర యాదవ్ దగ్గరికి పోకుండా చేయాలని ప్రయత్నం చేస్తే నిర్బంధాన్ని సైతం ఎదుర్కొనే కలవడం జరిగినదని మా ఉద్యమం శాంతియుతంగా జరుగుతుంటే ప్రభుత్వము పోలీసు వారు రైతులపై ఏకపక్షంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ భారీ పరిశ్రమల వారికి వత్తాసు పలకటం ఏమిటి అని ప్రశ్నించారు ప్రభుత్వము పోలీసు వారు రైతుల ఘోష ఆలోచించి చట్టబద్ధంగా వ్యవహరించాలని కోరారు ఉద్యమం మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించేలాగా ప్రభుత్వం వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు.

ఉత్సాహపూరిత వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం" ప్రతినెల 1 తేదీన గ్రామ సచివాలయం సిబ్బందితో పాటు కూటమి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు అందిస్తుంటే చూస్తూ ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు వికలాంగుల పెన్షన్ తీసేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తీవ్రంగా ఖండించారు. పందలపాడు గ్రామంలో గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ చిత్తారి ఆదిలక్ష్మితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వికలాంగుల పెన్షన్ నగదు 6 వేల రూపాయలు లబ్ధిదారులకు మోషే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న 5సంవత్సరాల కాలంలో వికలాంగులకు ఒక్క రూపాయి కూడా పెన్షన్ పెంచడానికి మనసుకు రాలేదని 3 వేల రూపాయలు వస్తున్న పెన్షన్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

నాయుడు చొరవతో వికలాంగులకు పెన్షన్ 6 వేల రూపాయలు చేసి ఇంటింటికి తిరిగి పంపిణీ చేపిస్తుంటే జగన్ మోహన్ రెడ్డికి కడుపు మంటగా ఉందని మోషే మండిపడ్డారు. వికలాంగుల పట్ల మానవత్వం చూపించాల్సిన ప్రతిపక్ష పార్టీలు వికలాంగులకు అందిస్తున్న పెన్షన్ పై రాద్ధాంతం చేయడాన్ని మోషే తప్పుపట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో అనర్హులు కూడా వికలాంగుల పెన్షన్ పొందుతున్నారని , అలాంటి అనర్హులను గుర్తించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మోషే గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి , ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష పార్టీలు సహకారం అందించాలే తప్ప నిరాధారమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని మోషే హెచ్చరించారు. పెన్షన్ తీసుకున్న వికలాంగులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ చిత్తారి ఆదిలక్ష్మి , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేవూరి ఏసు , వర్ల జోసఫ్ కిషోర్ , వర్ల ప్రమీల కుమారి తదితరులు పాల్గొన్నారు..

గిరిజన కాలనీలో గణనాధుని విగ్రహం వద్ద కొత్తపల్లి అన్నదానం

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోనిబ్రహ్మదేవం గిరిజన కాలనీ నందు గణనాధుని విగ్రహం వద్ద తిరుపతి పార్లమెంటు టిడిపి కమిటీ సభ్యులు, జిల్లా బ్రాహ్మణ సంఘం సభ్యులు కొత్తపల్లి కొత్తపల్లి రమేష్ కుమార్ తన తల్లిదండ్రులైన కొత్తపల్లి శ్రీనివాసులు, కొత్తపల్లి గంగాభవమ్మ గారి జ్ఞాపకార్థం వారి కుమారులు అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీలు గ్రామాలను నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం గణనాథుని నవరాత్రులలో భాగంగా కారణాలు ఏర్పాటుచేసిన ప్రతి చోటా ఉచితంగా విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో కూడా గణనాథులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గణపతి ఉత్సవాలను

ప్రధానంగా ఏ గ్రామంలోనైనా ఎక్కడైనా యువత ముందుకు వచ్చి చేస్తున్నాడు ఆనవాయితీగా మారిపోయింది అన్నారు. యువతలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ దైవ, సాంఘిక, క్రీడల లో ఎక్కువగా పాల్గొనాలని ఆయన యువతను కోరారు. సందర్భంగా డివిజన కాలనీ వద్ద ఏర్పాటుచేసిన విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బ్రహ్మదేవం సాగునీటిసంఘం అధ్యక్షులు ఆలూరు విష్ణువర్ధన్ రావు, స్థానిక టిడిపి నాయకులు బొబ్బేపల్లి అంకయ్య,పల్లాల రవీంద్ర, దాసరి శ్రీనివాసులు,ప్రసాద్ , రామ పెద్దలు,పిల్లలు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులకు సబ్సిడీ రుణాలు అందజేయాలని జెసికు వినతి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలను అందజేయాలని జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్ ను, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య కోరారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ బ్యాంకర్లు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను, లబ్ధిదారులకు సకాలంలో అందించడం లేదని ఆరోపించారు. రుణాలను పొందేందుకు గతంలో నిరుద్యోగ యువతీ, యువకులు జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పలువురు బ్యాంకర్లు లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ తక్కువగా ఉందని, పలు చిన్న చిన్న కారణాలతో పేర్లను తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలను అందించేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఆదుకోవాలని కోరారు. న్యాయవాది గుంజి నరేష్, కృష్ణ తదితరులు ఇచ్చిన వారిలో ఉన్నారని తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలి:సీపీఐ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఐ, ఆత్మకూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్ని సచివాలయాల్లో అర్జీలు అందజేశామన్నారు. అందులో భాగంగా ఆత్మకూరు పట్టణ పరిధిలోని సచివాలయాల్లో అర్జీలు ఇచ్చామన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని ఇల్లు లేని ప్రతి ఒక్కొక్కరి ఇచ్చి, ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారన్నారు. అధికారం లోకి వచ్చి కూటమి ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు ఇల్లు లేని పేదవాళ్లకు ఎక్కడ స్థలాలు ఇచ్చిన దాఖలు లేవన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి, రేషన్ కార్డులు మంజూరు చేసి, రేషన్ కార్డులు ఉన్నవారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్ర మాలు పెద్ద ఎతున్న నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, బెల్లంకొండ హాజరత్తయ్య, చెంచయ్య, కుమ్మరి కుంట నాగేంద్ర, ఎన్ కొండయ్య, మాల కొండయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజ్ క్లీన్ పనులు పరిశీలించిన ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని హరిజనవాడ, అరుంధతి వాడ, కొత్తపేట ఏరియాలో పారిశుధ్యం లో బాగం సైడ్ డ్రైనేజ్ క్లీన్ పనులను కార్యదర్శి కవిత తో కలిసి ఎంపిడిఓ భవాని పనులను పరిశీలించారు.

గ్రీవెన్స్ డే కి నాలుగు అర్జీలు

విశాలాంధ్ర-కలువాయి : మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే రెండు దారి సమస్యలు, అడంగల్ కరప్షన్, ఇంటి స్థలం మంజూరు కొరకు నాలుగు అర్జీలు వచ్చినట్లు ఇంచార్జి తహసిల్దార్ డి. వెంక టేశ్వర్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారుల ద్వారా ఫీల్డ్ ఎంక్వయిరీ చేయించి పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన లారీ

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయిలో సారవ దాటాక అదుపు తప్పి పంట కాలువలోకి లారీ దూసుకెళ్లింది. భారీ లోడుతో వెళ్తున్న లారీ డ్రైవర్ మద్యం ముత్తులో ఉండడం కారణంగా జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. వినాయక చవితి 5వ రోజు కావడంతో వినాయక స్వామి విగ్రహాలు నిమర్జన కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఇలా జరగడంతో ట్రాఫిక్ పూర్తిగా అంతరాయం ఏర్పడింది.

4వ తేదీన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 4తేదీ గురువారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహి స్తున్నట్లు ఈ సమావేశానికి, సర్పంచులు ఎంపీటీసీలు,మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఇన్చార్జి ఎంపీడీవో యం. భవాని తెలిపారు.

అవ్వ తాతల చిరునవ్వుల స్వప్నం ఎన్టీఆర్ భరోసా పెన్షన్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :వలేటివారిపాలెం మండలం లోని అంకభూపాలపురం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు,సీనియర్ అడ్వ కేట్ యూనిట్ ఇంచార్జ్ ప్రగడ శ్రీనివాసులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షంతో నేల వాలిన వరి పైరు

విశాలాంధ్ర-విడవలూరు : సోమశిల ప్రాజెక్టు కింద వేసిన రెండో పంట ఈమధ్య కురిసిన వర్షంతో నేల వాలింది విడవలూరు మండలం లో పలు గ్రామాల్లో కురిసిన వర్షంతో వరి పంట 1638 రకం 7 2 3 0 1 0 రకం నేల వాలింది దీంతో అన్న దాతల్లో గుబులో నెలకొంది వర్షపు నీరు బయటకు పంపేందుకు రైతులు అయ్యారు కాలువలు ద్వారా మోసపలేరు బయటకు వెళ్లే మార్గము లేక ఆందోళన చెందుతున్నారు అధికారులు పరిశీలించి కాలువలో పూడిక తీసి పొలాల్లో నిలిచిన వర్షపునీరు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.దళిత ప్రాంతమైన విడవలూరు, కొడవలూరు కోవూరు ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర-విడవలూరు :బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి నాయకులు విజయవాడలోని ఆంధ్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ను కలిసి విన్నవించామని ఆ బ్రాహ్మణుల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస శర్మ సోమవారం విడవలూరులో తెలిపారు. గరుడ పథకాన్ని పునర్దించాలని తొలగించిన పింఛన్లను ఇవ్వాలని విజయవాడలో విన్నవించాయన్నారు. బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు వాసుదేవరావు రమేష్ మణికుమార్ శేషాచార్యులు పని కుమార్ కలిసిన వారిలో ఉన్నారు.

రైతులకు ఆరుతడి పంట ప్రాముఖ్యతపై శిక్షణ

విశాలాంధ్ర-రాపూరు : మండలంలోని వేపినాపి గ్రామం లో మండల వ్యవసాయాధికారి పి.సోము సుందరం ఆధ్వ ర్యంలో జిల్లా వనరుల కేంద్రం నుంచి ఎస్.రామమోహన్ రైతు లకు ఒకరోజు శిక్షణా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరుతడి పంటల ప్రాముఖ్యత గురించి వివరించారు. మినుములో ఎల్‌బిజి 904,టిబిజి-104 రకం, పెసరలో ఐపిఎం 2-14, వరంగల్ 42(డబ్లూ జి-42) నువ్వులలో శారదా రకం (వైఎల్ఎం) జొన్నలో తెల్ల జొన్న (ఎన్ టి జె-5) రకాలు వేసుకుంటే తక్కువ ఖర్చుతో, తక్కువ నీటిని వినియోగించు కొని అధిక దిగుబడులు సాధించవ చ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిఎ హరిప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో తోడేటి వెంకటయ్య

విశాలాంధ్ర-ఆత్మకూరు : 14వార్డు ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు మొదటిగా ప్రమాణస్వీకారం చేసి 30 సంవత్సరాలు నిండిన సంద ర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియ చేశారు. ఎక్కడలేని విధంగా వృద్ధాప్య పెన్షన్ రూ.4000 ఇస్తున్నారన్నారు. అదేవిధంగా మన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆత్మకూరు నియోజకవర్గంను అభివృద్ధితో పరుగులు తీయిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఒంటేరు మల్లికార్జున, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నాం...పొలాలకు ఆధార్ లింక్ తొలగించండి

విశాలాంధ్ర-జలదంకి : మాకు పొలాలు లేకున్నా ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నాం,మా ఆధార్ కార్డులకు వేరే వాళ్ళ పొలాలు లింక్ అయ్యాయి, తొలగించాలని కర్నొలువారిపాలెం గ్రామానికి చెందిన సీహెచ్.కొండవ నాయుడు జలదంకి తహసిల్దార్ ప్రమీలకు విజ్ఞప్తి చేశారు.తన పేరు,భార్యా కుమారుల పేర్లతో ఉన్న ఆధార్ కార్డులకు పలు సర్వే నంబర్స్ తో లింక్ అయ్యి ఉండటంతో గత ప్రభుత్వంలో ఆటో వాళ్ళకి అందజేసే పథకానికి దూరమయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహసీల్దార్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మ పాలెం గ్రామంలో మంద బయలు భూమికి ఇద్దరికీ పట్టాలిచ్చారని, రద్దు చేయాలంటూ తాసిల్దార్ కు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై వారం రోజుల లో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హామీ ఇచ్చారు.

నేడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వేడుకలను జయప్రదం చేయండి : లక్ష్మీనరసింహం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఈనెల 2 మంగళవారం ఉదయం 10:00 గంటలకు వలేటివారిపాలెం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు,కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి బుర్రా. మధుసూదన్ యాదవ్ పాల్గొని రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు అనం తరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు. కావున వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు వివిధ హోదాలో ఉన్న అనుబంధ సంఘం విభాగ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండలపార్టీ అధ్యక్షులు అనుమోలు లక్ష్మీ నరసింహం కోరారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర- రాపూరు : రాపూరులో పారిశుధ్యం పనుల్లో కార్మికులతో తమ తమ వార్డుల్లో 7వ వార్డు సభ్యురాలు సయ్యద్ ఆరీఫా దగ్గర వుండి పారిశుధ్యం పనులు చేయించారు. పారిశుధ్యం. వీధి దీపాలు,వార్డు స్థానికులకు ఎటువంటి సమస్యలు వున్న సయ్యద్ ఆరీఫా తన వంతు సేవలంది స్తున్నారు. రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ,బిసి,మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలుగా సేవలందిస్తున్న సయ్యద్ ఆరీఫా .స్థానికులచే అబినందనలు పొందుతున్నారు.

నేడు ఘనంగా జనసేనాని పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఈనెల రెండవ తేదీన జనసేన అధినేత, మా మార్గదర్శకుడు, జన సైనికుడు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం జనసేన సర్వేపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయం ఆయన విలేకరులతో మాట్లాడుతూసెప్టెంబర్ 2 డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గం లో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో పొట్లూరు సుబ్రహ్మణ్యం మనుబోలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మలపల్లి శ్రీనివాసులు రైస్ మిల్లు వద్ద అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి లోని నిమ్మలపల్లి శ్రీనివాసులు రైస్‌మిల్ సెంటర్లో వినాయక మండపం వద్ద సోమవారం అన్న ప్రసాద వితరణ చేశారు. జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-జలదంకి : జలదంకిలో టీడీపీ మండల కన్వీనర్ పులిగుంట మధు మోహన్ రెడ్డి సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదా రులకు అందజేశారు. లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎలా ఉన్నావ్ అంటూ అవ్వ తాతలను పలకరించి, వారికి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏగూరి రఘు, వింత సుబ్బారెడ్డి, కుంకు చిన్న వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవ్వ తాతల చిరునవ్వుల స్వప్నం ఎన్టీఆర్ భరోసా పెన్షన్

విశాలాంధ్ర -కలువాయి: వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు కలువాయిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేసిన కలువాయి మండల టీడీపీ నాయకులు చల్లా రఘురామిరెడ్డి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జిలు, యూనిట్ కో ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు (కూరగాయలు) అందర్నీ ఆకర్షించాయి. ఎలాంటి పురుగు మందులు వాడకుండా, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, వేపాకు కషాయాలు, ఇంగువ ద్రావణం, నీమాస్త్రం వంటి ప్రకృతిలో లభించే వాటితోనే పంటల సాగు మహిళా రైతులు మండలంలో చేస్తున్నారు. చిన్న క్రాక, బ్రాహ్మణ కాక గ్రామాలలో మహిళా రైతులు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏటీఎం పద్ధతిలో ఎలాంటి రసాయనిక ఎరువులు, పురుగు మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో వారు అందించిన కూరగాయలను ప్రతి సోమవారం జలదంకి తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో కానీ, ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయ ఆవరణలో కాని విక్రయిస్తామని మహిళ రైతులు తెలిపారు. తాము పండించిన పంటలు తమ ఇళ్ల వద్దకు వచ్చి గ్రామస్తులు తీసుకెళ్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు ఆర్. ప్రమీల, ఎం. కుమారి, వి.మౌనిక, పి.శ్రావణి, టి. సుజాత లు పాల్గొన్నారు.

కే సి గుప్తా జయంతి సందర్భంగా నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు : వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కె.సి.గుప్తా జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని బలిజ పాలెంలోని ప్రాథమిక పాఠశాలలో కే సి గుప్తా చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.తదనంతరం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకములు, పలకలు, పెన్నులు,పెన్సిల్లు,బిస్కెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ కె.సి. గుప్తా గొప్పతనాన్ని, వాసవి క్లబ్స్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ సెక్రటరీ గాధం శెట్టి మణికుమార్, ట్రెజరరీ కొణిజేటి విజయ్ కుమార్,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నారాయణ సుకన్య, సెక్రెటరీ పేరూరి లలిత, జెడ్. సి. కొత్తూరి నటరాజకుమారి, ఐ.పి.సి. గుర్రం మంజుల కుమారి,ఆర్.సి. కోట వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్. ఇన్నమూరి శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, గుర్రం అల్లూరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జి.మేకపాడు గ్రామాన్ని కనిగిరి నియోజకవర్గంలో కలపండి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణ టీడీపీ కార్యాలయంలో సోమవారం ఉదయం జి మేకపాడు గ్రామస్తులు కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామం కందుకూరు నియోజకవర్గం లో ఉందని, కానీ మా గ్రామానికి కందుకూరు సుమారు 45 కిలోమీటర్ల దూరం ఉన్నందువలన మేము చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. కనిగిరి నియోజకవర్గంలో మా గ్రామాన్ని కలపాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయాన్ని పై అధికారులు దృష్టి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడపాటి బ్రహ్మయ్య గ్రామస్తులు లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, లక్కిరెడ్డి మల్లికార్జున, ఉప్పతి శ్రీనివాసులరెడ్డి, దాదాని వెంకటేశ్వర్లు నేలపాటి దావీదు మల్లికార్జున పాల్గొన్నారు.

పెద్దపవని రైల్వే ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తిచేయాలి :ఆర్డీఓకి వినతి

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలో సుమారు 15 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని రైల్వే ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తిచేయాలని కోరారు. కావలి పట్టణంలో సుమారు 15 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని రైల్వే ఓవర్ బ్రిడ్జిని తక్షణమేపూర్తిచేయాలని కోరుతున్నాం. సుమారు 100 గ్రామాల ప్రజల రాకపోకలకు, రావాణాకు అవసరం అయిన పెద్దపవనిబ్రిడ్జి ఏళ్ళ కాలం నుండి అసంపూర్తిగా ఉంది. రైల్వే శాఖ వారు వారి ప్రాంతం వరకు నిర్మాణం పూర్తి అయ్యి 15సంవత్సరాలు అవుతుంది. రైల్వే ట్రాక్కు అవతల, ఇవతర ఆక్రమణలు తొలిగించి వారికి నష్టపరిహారం కూడా పూర్తిగా అందించటం జరిగింది. మరి ఎందుకు బ్రిడ్జి నిర్మాణం జరగడ లేదు. ప్రజల కష్టాలు ప్రభుత్వానికి కనపడటలేదా? ఈ బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉండటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు పట్టణంలోకిరావాలన్నా, నిత్యం రాకపోకలు జరగాలన్నా, కూడా ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక పట్టణంలోకి రావాలంటే చుట్టూ తిరిగి రావటం వలన ఆటోలకు అధిక మొత్తం చెల్లించాల్సి వస్తుంది. ఏదైనా అత్యవసరం అయ్యి ఆసుపత్రికి రావాలన్నా అంబులెన్సు రావాడానికి కూడా చాలా సమయం అవుతుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే కావలిపట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు పూర్తిగా తగ్గిపోతుంది. కనుక కావలి పెద్దపవని బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేసి ప్రజలకుఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నాం.ఇప్పటికే కావలి పట్టణంలో ఉన్న ఉదయగిరి బ్రిడ్జి ట్రాఫిక్ను తట్టుకోలేకపోతుంది. భారీ వాహనాలు తిరిగి తిరిగి ఉదయగిరి బ్రిడ్జి తీవ్రంగా దెబ్బతినింది. అంతేగాక ఆ బ్రిడ్జి బరువుకు మించి భారీ వాహనాలు తిరగటం వలన దాని జీవితకాలం తగ్గిపోయింది. పగుళ్ళు, నెర్రెలు బారి ఉన్నాయి. నిత్యం రిపేర్లు చేయాల్సి వస్తుంది. ఇలానే ఉంటే భవిష్యత్లో ఉదయగిరి బ్రిడ్జిపై ప్రయాణాలు తగ్గించాల్సి వస్తుంది. ఏదైనా ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడాఉన్నాయి.ఒకవైపు ఉదయగిరి బ్రిడ్జీ పరిస్థితి బాగోలేదు. మరోవైపు పెద్దపవని బ్రిడ్జి ఏళ్ళ తరబడి అసంపూర్తిగా ఉంది.ఇప్పటికే కావలి పట్టణంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. ప్రజలు తీవ్ర ఇక్కట్లపాలవుతున్నారు. భవిష్యత్లో ట్రాఫిక్ కష్టాలు మరింతగా పెరుగుతాయి. కనుక తక్షణమే 100గ్రామాలకు అవసరం అయిన పెద్దపవని బ్రిడ్జి నిర్మాణాన్నిపూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక, కన్వీనర్ కరవది భాస్కర్, దామా అంకయ్య, ఎర్రం శెట్టి కృష్ణ మోహన్, బోసు, దర్గా బాబు, ఆ మంచి సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాలెం హై స్కూల్ హెడ్మాస్టర్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న తోట. వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-కావలి : కావలి రూరల్ మండలంలోని సర్వాయిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పి.వి. రమణ గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ చేసినందున సీనియర్ ఉపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులుగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రధానోపాధ్యాయుని వారసత్వాన్ని కొనసాగిస్తూ ఈ పాఠశాలను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడానికి కట్టుబడి ఉన్నానని తెలియజేసినారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి, వారి విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి శాయ శక్తులా కృషి చేస్తానన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు మరింత శ్రద్ధతో బోధించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా ప్రగతిని నిశితంగా పర్యవేక్షించాలన్నారు. అందరి ఉమ్మడి లక్ష్యం ఈ పాఠశాలను విద్యా, క్రీడలు మరియు సాంస్కృతిక రంగాలలో ఒక ఆదర్శవంతమైన కేంద్రంగా మార్చడం. ఈ లక్ష్యసాధనలో అందరి సహాయ సహకారాలు తీసుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు.

రోగులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజుసర్వేపల్లి నియోజకవర్గం లోని వెంకటాచల మండలంలో సామాజిక ఆరోగ్య కేంద్రం నందు పేషంట్లకి బెడ్ షీట్లు, బ్రెడ్డు పంపిణీ చేయడం సోమవారం జరిగిందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బోబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు.ఈమెరుకైన విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ అన్న, జనసైనికులు అన్న, ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాదు సేవ భావంతో ప్రజలకు చేరువుగా పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలను పాటిస్తూ ఎంతో క్రమశిక్షణగా చూసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అంటే కేకులు కట్ చేయడం, టపాసులు కాల్చడం, డీజేల్లతో రచ్చ చేసి ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా కాకుండా ప్రజలకి చేరువుగా ఉండే విధంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా సమాజంలో తలెత్తుకునేలా సేవా కార్యక్రమాలను చేయడంలో జనసేన పార్టీ ఎప్పుడు కూడా ముందుంటుందన్నారు.మా అధినేత ప్రజా నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఆయనకి ఎల్లప్పుడూ ఉంటాయని రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థాయిలో ఉంటాడని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు సందూరి సాయి శ్వేత,శ్రీహరి, సుబ్రహ్మణ్యం, మైలేరియా విష్ణు, చల్లా చెంచయ్య, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, చిన్న, కోలంగారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ కార్యాలయంలో మంచినీటి కోసం మహిళల నిరసన

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల కేంద్రంలో సోమవారం గ్రీవెన్స్ నందు పెన్న బద్దవోలు గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. మూడు నెలలుగా తాగేందుకు నీటి వసతి లేకుండా పోయిందని, వినాయక స్వామి నిమ జ్జనం అనంతరం కనీసం బొట్టు నీరు కూడా తాగేం దుకు కూడా ఇంట్లో నీరు లేకపోవడంతో పసిబిడ్డల ను సైతం ఎంపీడీవో కార్యాలయానికి తీసుకువచ్చి మహిళలునిరసన తెలియజేశారు. పంచాయతీ కార్య దర్శివరలక్ష్మి కి పలుమార్లు విన్నవించుకున్న ఏ ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు. మూడు నెలలుగా నీటి కొరత ఉందని వినతి పత్రాన్ని ఎంపీడీవో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్ రమేష్ కు అందజేశారు. పంచాయతీలో నీరు వదిలే వాటర్ మెన్ అసభ్యకరంగా మాట్లాడుతున్నారని మహిళలు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఇంటింటి వద్ద నగదు వసూలు చేస్తూన్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు. నీటి వసతి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాది, కారులు స్పందించి త్రాగేందుకు నీరు అందించాలని మహిళలు కోరుకుంటున్నారు.

మహాగణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-కావలి : కావలి మానస సెంటర్ లోని కలుగోళ శాంభవి అమ్మ వారి దేవస్థానంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహాగణపతిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి దర్శించుకున్నారు. మహా గణపతి వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రత్యేక హారతి కార్యక్రమం తిలకించారు.